# శాఖ శాఖలోనూ....

# పన్ను వసూల్లో వేగం పెరగాలి

......పన్ను వసూళ్ల పెంపుపై సమీక్ష సమావేశం

.....జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్.



**పుట్టపర్తి,మే20 (సీమవార్త బ్యూరో) :-**

జిల్లాలో వస్తు సేవల పన్ను, వృత్తి పన్ను వసూళ్లను సమర్థంగా పెంచాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని చిన్న సమావేశ మందిరంలో వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారులు, జిల్లా అధికారులతో కేంద్ర సమన్వయ సంఘం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.వస్తు సేవల పన్ను ఆదాయాన్ని గణనీయంగా పెంచేందుకు జిల్లా అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ సమన్వయంతో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. బకాయి ఉన్న వృత్తి పన్ను వసూళ్లను వేగవంతం చేసి నిర్ణీత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.పన్ను వసూళ్లు ఒక్క శాఖకే పరిమితం కాకుండా ప్రభుత్వంలోని అన్ని విభాగాలు వాణిజ్య పన్నుల శాఖకు అవసరమైన సమాచారం అందించి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ (ఎఫ్ఎసి డిప్యూటీ కమీషనర్) స్వర్ణ లత, అసిస్టెంట్ కమీషనర్(పుట్టపర్తి సర్కిల్) ఎం.చందు, సహాయ కమిషనర్(హిందూపూర్ సర్కిల్) వై.కృష్ణవేణి, గనులు శాఖ ఎడి అమీర్,ఇతర అధికారులు పాల్గొన్నారు.


సీమ వార్త

తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 గురువారం 21 మే 2026


# గోరంట్ల ఖాకీల కన్ను కప్పి....

# గంజాయి భలే ఎంజాయ్..!!

గోరంట్ల లో కొత్త రకం వ్యాపారానికి తెరలేపిన గంజాయి బ్యాచ్.

మండల సరిహద్దు లో రైతులకు దొరికిన గంజాయి వ్యాపారి.

ఒకవైపు ర్యాష్ డ్రైవింగ్ మరోవైపు క్షణికావేశం... మత్తులో యువత.

ఇటీవల గోరంట్ల బస్టాండ్ లో విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణ ఇదేనా.

కదిరి ముఠా అనునిత్యం గోరంట్ల లో సరఫరా చేస్తుందా.

పోలీసులకు పట్టుబడ్డ నిందితుడు అనేక గంజాయి కేసులో ఉన్నాడా.



ధనార్జనే టార్గెట్ గా...యువతపై కన్నేసి.

"840" రకం పాన్ బీడా లో మత్తునిచ్చే గంజాయి..!!






# తొలిసారి ఆ పల్లెకు చేరిన...

# ప్రగతి రథ చక్రాలు..!!



.....ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో గ్రామాలకు ఆర్టీసీ బస్సులు

....మాదాపురం, పాతపాళ్యంకు ఆర్టీసీ సర్వీసులు ప్రారంభం

....కార్యక్రమంలో పాల్గొన్న రీజనల్ ఛైర్మన్ పూల నాగరాజు, ఆర్.ఎం

....ఎమ్మెల్యే సునీత, నాగరాజు, ఆర్.ఎం కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు

...సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రజాపాలన సాగుతోందన్న ఎమ్మెల్యే సునీత




# గోరంట్ల గడ్డలో....సీమ వార్త ప్రింటింగ్

# ప్రారంభం గర్వ కారణం.

సీమ వార్త కార్యాలయంలో ... వైసిపి యువత.

చైర్మన్ డాక్టర్ ఈశ్వర్ బీరే ను సన్మానించిన... మండల వైసిపి యువ మైనార్టీ నేత భక్తర్ టీం.





**గోరంట్ల మే 20 సీమ వార్త.**

గోరంట్ల పట్టణంలో ఇటీవల ప్రారంభమైన సీమ వార్త దినపత్రిక ప్రింటింగ్ ఎడిషన్ కార్యాలయం ప్రారంభమై నేపథ్యంలో గోరంట్ల మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నేతలు మంగళవారం సందర్శించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మైనార్టీ నేత భక్తర్, మండల ఎస్సీ సెల్ నాయకులు ఓబుల్ కుమార్ ఆధ్వర్యంలో సీమ వార్త కార్యాలయం సందర్శించి చైర్మన్ డాక్టర్ బిరే ఈశ్వర్ రాయల్ ను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భక్తర్ మరియు ఓబుల్ కుమార్ ను మాట్లాడుతూ ఒక మారుమూల ప్రాంతంలో సాధారణ రిపోర్టర్ గా తన ప్రయాణాన్ని - మిగతా3లో



# వడ్డెర విద్యార్థులకు ఘనసన్మానం

...ముఖ్య అతిథిగా పాల్గొన్న ఓబన్న వారసులు - బాల నరసింహులు

....జాతి అభివృద్ధి విద్యతోనే సాధ్యం -- వడ్డి సుధాకర్





హిందూపురం మే 20 సీమ వార్త.

అఖిలభారత ఒడ్డె ఓబన్న సేవాసమితి ఆధ్వర్యంలో 10వ మరియు ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు వడ్డే ఓబన్న యువ ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వడ్డే ఓబన్న వారసులు బాల నరసింహులు హాజరై భవిష్యత్తులో వడ్డెరలు ఉన్నతంగా ఎదగాలని, భావితరానికి బాసటగా నిలవాలని మాట్లాడారు. వడ్డి సుధాకర్ మాట్లాడుతూ జాతి అభివృద్ధి విద్యతోనే సాధ్యమని, మీ చదువుకోసం తమవంతుగా తగిన సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడూ ముందుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడియారాజులు ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటేశులు, గౌరవాధ్యక్షులు అశ్వర్థప్ప మాట్లాడుతూ విద్య పట్ల విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి,రవి, ఆంజనేయులు, వడ్డే శ్రీకాంత్ (పరిగి ), రాజు, వేణు జిల్లా వ్యాప్తంగా ఉన్నత మార్కులు సాధించిన వడ్డెర విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

- కూలి పని చేస్తూ మృతి చెందితే 10 లక్షలు ఇవ్వాలి

లేపాక్షి మే 20 సీమ వార్త :

ఉపాధి హామీపనుల్లో ఎదురవుతున్న సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం పిలుపులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగాసచివాలయాల దగ్గర నిరసన కార్యక్రమాలు జరపాలని పిలుపులో భాగంగా బుధవారం లేపాక్షి మండల కేంద్రంలో లేపాక్షి గ్రామ సచివాలయం చోవలసముద్రం గ్రామ సచివాలయం కంచి సముద్రం గ్రామ సచివాలయం దగ్గర నిరసనలు తెలిపారు.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ నర సింహప్ప మాట్లాడు తూ గ్రామాల్లో నివసిస్తున్న చిన్న కారు రైతులు కూలీలు పెరుగుతున్న యంత్రీకరణ వల్ల గ్రామాల్లో కూలీలకు పనులు లేక కుటుం బాలను పోషించుకొనుటకు అనేక మంది గ్రామాల నుండి పట్టణాలకు వలసలు వెళ్లే పరిస్థితి ఉండేది. ఈ వలసలు ఆపడానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం తీసుకురావడం జరిగింది కొంతకాలం గ్రామాల్లో నివసించే కూలీలకు ఉపాధి పథకం బాగా ఉపయోగం పడడం వల్ల వలసలు ఆగాయి. కేంద్ర ప్రభుత్వం పాత చట్టాన్ని సవరించి విబి గ్రామ్ జి తెచ్చి పేదల పొట్టు కొట్టేలా ఉంది గాంధీ పేరుతో ఉన్న చట్టాన్ని పేరు మార్చి 125 రోజులకు పెంచుతామని గొప్ప లు చెప్పినా ప్రభుత్వం రోజులు పెంచింది. కానీ భారీగా నిధులు తగ్గించి గత చట్టంలో ఉన్న గ్యారెంటీని రద్దు చేసింది కేంద్రం ప్రతి ఏడాది 90% అంటే 9,000 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం 10% అంటే 1000 కోట్లు మన రాష్ట్రానికి కేటాయించింది కొత్త చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 40% అంటే 4వేల కోట్లు కేటాయిస్తే కేంద్రం 6000 కోట్లు ఇస్తా మని చెప్పింది ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఉపాధి హామీకి ఇవ్వడానికి 4000 కోట్లు మా దగ్గర లేవన్నా రన్నారు. ఈ రకంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభు త్వాలు ఉపాధి కూలీలను పూర్తిగా దగా చేసే పద్ధతుల్లో మాట్లాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తూ రాబోయే కాలంలో కూలీల తరఫున నిలబడి దశలవారీగా పోరా టాలు నిర్మిస్తామ న్నారు.



**- కూలీల డిమాండ్స్**

ఉపాధి హామీకి మన రాష్ట్రానికి పదివేల కోట్లు కేంద్రం నిధులు కేటాయించాలి.సమ్మర్ అలవెన్స్ కొనసా గించాలి. మంచి నీళ్లు మజ్జిగ సౌకర్యం కల్పించాలి. 30 రోజులు పని చేసినా ప్రతి కుటుంబానికి పనిముట్లు ప్రతి గ్రూపు కి టెంటు మెడికల్ కిట్టు ఇవ్వాలి, ఉపాధి వేతన దారులు ప్రమాదంలో మరణిస్తే 10 లక్షలు ఎక్స్ గ్రేసియా ఇవ్వాలి. పేస్ యాప్ రద్దు చేయాలి రెండు పూటలా పని పద్ధతి రద్దు చేయాలి. కుటుంబానికి 200 రోజులు పని రోజులకి 700 రూపాయలు వేతనం ఇవ్వాలి అవినీతిని అరికట్టాలి. పని ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్న వారికి పని కల్పించ కపోతే నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నా రు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కృష్ణమూర్తి ఉపాధి కూలీలు నాగరా,జు లక్ష్మమ్మ, సరోజమ్మ ,కాంతమ్మ, వెంకట లక్ష్మమ్మ, శోభారాణి, చంద్ర కళమ్మ లక్ష్మీనరసమ్మ భారతి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర మే 20 సీమ వార్త

నియోజకవర్గం పంచాయతీ హుని సేకుంట, గ్రామములో బుధవారం ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వైస్సార్ పార్టీ సి ఈ సి మెంబెర్ తిప్పేస్వామి. నియోజకవర్గం పరిధిలోని రోళ్ల మండలం ఎం రాయపురం పంచాయతీ హునిషేకుంట గ్రామం లో గ్రామ దేవత మారెమ్మ దేవి జాతర జరిగింది. వైస్సార్ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి పాల్గొని గ్రామం దేవత ఆశీస్సులు తీసుకొని తరువాత నాయకులు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. కుటుంబాలు మొత్తం వచ్చి మీరు వచ్చినందుకు మాకు చాలా సంతోషం గా ఉంది దేవుని దయ వలన మళ్ళీ మీరు ఎమ్మెల్యే కావాలని గ్రామం లో అందరు కొనియాడారు. ఈ సందర్భంగా.రోళ్ల జడ్పీటీసీ అనంతరాజ్, మాజీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, వైయస్సార్ పార్టీ రాష్ట్ర బోయ కార్పొరేషన్





మాజీ డైరెక్టర్ రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తనయుడు జయరాజ్, మాజీ కౌన్సిలర్ అంజన్ , మాజీమార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీనివాసులు మెలవాయి మాజీ సర్పంచ్ రంగనాథ్, హేమావతి మాజీ సర్పంచ్ తిప్పేస్వామి, కాకి పంచాయతీ ఎంపీటీసీ యరగుంటేశ్వర గుండుమల నాగేష్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మంజునాథ్, జిల్లా పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి ఆంజనేయులు, మడకశిర పట్టణ సీనియర్ నాయకులు సుధీర్ రెడ్డి ,గోవిందప్ప, బాలు, ఇతరులు పాల్గొన్నారు.

## బి ఎల్ ఏలకు ఓటర్ల జాబితా సవరణపై శిక్షణ కార్యక్రమం




మడకశిర మే 20 సీమ వార్త

పట్టణంలోని మారుతి నగర్‌లో కుంకిటి వక్కలిగా అధ్యక్షుడు రంగే గౌడ్ నివాసం వద్ద బి ఎల్ ఏలకు , ఎస్ ఐ ఆర్ ఓటర్ల జాబితా సవరణపై విస్తృత స్థాయి శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. జరిగింది.

వైఎస్ఆర్సిపి పార్టీ సమన్వయకర్త ఎస్.ఎల్. ఈరలక్కప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బి ఎల్ ఏల పాత్ర, బాధ్యతల గురించి వివరించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఎలా నిర్వహించాలనే అంశాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో సమన్వయకర్త ఈరలక్కప్ప,రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ స్థాయి నాయకులు చల్ల మధుసూదన్ రెడ్డి, వజ్ర భాస్కర్ రెడ్డి, మహేష్, రంగే గౌడ్, గోవర్ధన్ రెడ్డి, హల్కూర్ కాంత్ రాజు, నీలకంఠాపురం తిప్పేస్వామి, నాగభూషణ్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నరసింహమూర్తి, జి.బి. శివకుమార్, ఓం కుమార్, శ్రీరాములు, రామిరెడ్డి, త్రిలోక్, యెంజర్ గౌడ్, సంతోష్‌బి తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# వైసీపీ రాష్ట్ర యూత్ వింగ్ జనరల్ సెక్రటరీగా... తాడిమర్రి మనోజ్ కుమార్ రెడ్డి

.....తాడిమర్రి లో ర్యాలీ!



**తాడిమర్రి మే 20 సీమ వార్త:** తాడిమర్రి , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం (స్టేట్ యూత్ వింగ్) జనరల్ సెక్రటరీగా తాడిమర్రి మనోజ్ కుమార్ రెడ్డి నియమితులయ్యారు. పార్టీ అధిష్టానం ఆయనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలను అప్పగించడంతో నియోజకవర్గ వ్యాప్తంగా వైయస్సార్సీపీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది. ఈ నియామకాన్ని పురస్కరించుకుని తాడిమర్రి మండల కేంద్రంలో వైయస్సార్సీపీ యువజన విభాగం, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అత్యంత వైభవంగా భారీ విజయ ర్యాలీని నిర్వహించారు. పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారి తాడిమర్రికి విచ్చేసిన మనోజ్ కుమార్ రెడ్డికి పార్టీ శ్రేణులు, అభిమానులు, యువత బ్రహ్మరథం పట్టారు. గ్రామ పొలిమేరల నుంచే వందలాది మంది భారీ ప్రదర్శనగా ఆయనను ఊరేగింపుగా తీసుకువచ్చారు. దారిపొడవునా బాణసంచా కాలుస్తూ, డప్పు వాయిద్యాల నడుమ "జై జగన్", "మనోజ్ కుమార్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ చేసిన నినాదాలతో తాడిమర్రి పురవీధులు మారుమోగాయి . ర్యాలీ అనంతరం స్థానిక కూడలిలో ఉన్న స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి మనోజ్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ఆయనకు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. తాడిమర్రి మనోజ్ కుమార్ రెడ్డి మాటల్లో... "నాపై నమ్మకంతో రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రటరీగా ఇంతటి కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, యువతను మరింత చైతన్యవంతం చేయడానికి నా శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు.



## పొలాల్లో ఫల్టీలు కొట్టిన ప్రైవేటు బస్సు.

.... తప్పిన పెను ప్రమాదం... ఐదు మందికి గాయాలు

.... మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ.

.... గోరంట్ల మండలం కోరేవాండ్లపల్లి సమీపంలో ఘటన.






గోరంట్ల మే 20 సీమ వార్త.

ప్యాసింజర్లతో వెళుతున్న ఓ ప్రైవేట్ బస్సు ప్రమాదానికి లోనై హైవేలో అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళుతూ పల్టీలు కొట్టుకుంటూ వెళ్లిన సంఘటన ఒక్కసారిగా తీవ్ర భయాందోళనకు గురిచేసింది.ఇలాంటి సంఘటన గోరంట్ల మండలంలోని కోరేవాండ్లపల్లి గ్రామ సమీపంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఈ సంఘటనలో డ్రైవర్ మహేష్, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణమ్మ, సుధీర్, పద్మ లు గాయపడ్డారు. గాయపడ్డ వీరిని హుటాహుటిన గోరంట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్సలు నిర్వహించారు. అయితే సంఘటన స్థలంలో ప్రమాదం పెద్ద స్థాయిలో జరిగిన ఎలాంటి ప్రాణం నష్టం దొరకపోవడంతొ అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ ఒక మహిళకు మెడలోని బంగారు గొలుసు మాయం కావడంపై బాధితులు స్థానిక పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సంఘటనపై గోరంట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆన్లైన్ అమ్మకాలు... కొనుగోలు ధరలకు అనర్థం, మాకు వ్యాపార నష్టం.

... దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా.. గోరంట్లలో నిరసన తెలిపిన కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్.

గోరంట్ల మే 20 సీమ వార్త.



ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలను నివారించడంతో పాటు పలు కీలక డిమాండ్ల సాధన కోసం అఖిల భారత కెమిస్టుల సమాఖ్య పిలుపుమేరకు మంగళవారం చేపట్టి న దేశవ్యాప్త సమ్మెకు శ్రీ సత్యసాయి జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.?మెడికల్ షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ గా వెళ్లి తహసిల్దార్ మధు నాయక్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల మెడికల్ షాప్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటర్లో "వీణ" మోగించిందని... పురంలో సొంత కులం ఆత్మీయ సత్కారం.

.... ఇంటర్లో 947 మార్కులు సాధించిన సాయి వీణకు... వడ్డే ఓబన్న సేవాసమితి అభినందన సన్మానం.

గోరంట్ల మే 20 సీమ వార్త.



అఖిలభారత వడ్డే ఓబన్న సేవాసమితి సత్యసాయి జిల్లా ఆధ్వర్యంలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ మార్కుల సాధించిన విద్యార్థిని విద్యార్థులకు వడ్డే ఓబన్న యువ ప్రతిభ పురస్కారాలను అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వడ్డే ఓబన్న వారసులు బాల నరసింహులు హాజరై భవిష్యత్తులో వడ్డెరలు అత్యున్నతంగా ఎదగాలని భావితరానికి బాసటలుగా నిలవాలని మాట్లాడారు వడ్డే సుధాకర్ మాట్లాడుతూ జాతి అభివృద్ధికి విద్యతోనే సాధ్యమని మీ చదువు కోసం తమవంతుగా తగిన సహాయం సహకారాలు అందించడానికి ఎల్లప్పుడూ ముందుంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గోరంట్ల మండలానికి చెందిన గౌను వారి పల్లి సింగిల్ విండో అధ్యక్షులు వై రవి మోహన్ ఆంజనేయులు శ్రీకాంత్ రాజు వేణు రవి విజయలక్ష్మి నందకుమార్ రవికుమార్ ఉన్నత మార్కులు సాధించిన సాయి వీణ ధనుష్ సంధ్యారాణి. తదితరులను అత్యున్నత మార్కులు సాధించినటువంటి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## అవ్వ,తాతల మధ్య ఘనంగా.... జూనియర్ ఎన్టీఆర్ బర్త్డే వేడుకలు.



గోరంట్ల మే 20 సీమ వార్త.

గోరంట్ల మండలంలోని జీనవాండ్లపల్లి వద్ద గల మంజుల వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ అనాధ, వృద్ధాశ్రమంలో జూనియర్ ఎన్టీఆర్ బర్త్డే సందర్భంగా అవ్వ, తాతల మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ,అన్నదాన కార్యక్రమం నిర్వహించి బర్త్డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో చేసుకోవాలని, మరింత పేరు ప్రఖ్యాతలు సంపాదించి ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభిమానులుగా కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకుడు చంద్ర , డీలర్ సురేంద్ర ,అమర్ ఎన్టీఆర్ ,మేస్త్రి లోకేష్ బోర్వెల్ రమేష్ ,భాను ప్రకాష్ ,మూర్తి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

సీమ వార్త
తెలుగు దినపత్రిక

## ఏపీ పి టి డి నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా

మడకశిర మే 20 సీమ వార్త



ఏపీ పి టి డి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రెండు రోజుల ధర్నా కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఎన్ఎంయుఏ ఆధ్వర్యంలో డిమాండ్స్ బ్యాడ్జీలు ధరించి గేట్ మీటింగ్ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కొత్తగా ప్రవేశపెట్టబోతున్న విద్యుత్ బస్సులను ప్రైవేట్ కంపెనీలకు ధారా దత్తం చేయకుండా ఆర్టీసీ ద్వారా గాని ప్రభుత్వం ద్వారా గాని కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నిర్వహించాలి.

స్త్రీ శక్తి పథకం లో భాగంగా ఇస్తున్న జీరో టికెట్స్ ఇష్యూ చేసే విధానాన్ని వెంటనే నిలుపుదల చేసి మిగతా వాళ్లకు మాత్రమే టికెట్ ఇచ్చే విధంగా చేసి కండక్టర్లకు పని భారం తగ్గించాలి. పిఆర్సి కమిటీని వేసి వెంటనే ఐ.ఆర్.చెల్లించాలి. పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలు అరియర్స్ తో సహా చెల్లించి లీవ్ ఎన్కేష్మెంట్ కూడా ఇవ్వాలి. ఆర్టీసీ ఉద్యోగులకు ఈ హెచ్ ఎస్ ద్వారా కాకుండా పాత పద్ధతిలోనే ఆర్టీసీ ద్వారా వైద్య సదుపాయం కల్పించాలి. పెరిగిన ప్రయాణికుల సంఖ్యకు తగ్గట్టుగా బస్సుల సంఖ్య ను కూడా పెంచాలి అనే ప్రధాన డిమాండ్లతో గేట్ మీటింగ్ నిర్వహించి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపో ఎన్ఎంయుఏ నాయకులు కరియప్ప ,రామకృష్ణ ,ముద్దప్ప ఇతర సభ్యులు పాల్గొన్నారు..

## ఏపీ లా సెట్ లో 2869 ర్యాంక్ సాధించిన సీ. శివకుమార్

– అభిందించిన పలు విద్యార్థి సంఘాలు, పలువురు నేతలు, అధికారులు...

రొద్దం మే 20(సీమవార్త)



ఏ ఐ యస్ ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా అనంతపురం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గా ఉండి విద్యార్థులు కు ఎన్నో సేవలు అందించి అధికారులకు సన్నిహితంగా ఉండి ఏ పి లా సెట్ పరీక్షలు లో 2869 ర్యాంకు సాధించడము తో పలువురు విద్యార్థి సంఘాలు మరియు పలువురు నేతలు, అధికారులు అభినందించారు. ఈ సందర్బంగా విద్యార్థులు సమస్యల మీద ఉద్యమాలే కాకుండా చదువులు పట్ల కూడా ముందుంటామని శివకుమార్ తెలిపారు. అలాగే సామాన్య ప్రజల పట్ల న్యాయ పరమైన వాధన పట్ల కూడా ముందుంటానని శివకుమార్ తెలిపారు.

## ఘనంగా జన్ భగీదారి, సబసే దూర్ సబసే పెహలి కార్యక్రమం...





**తనకల్లు, మే 20 సీమవార్త న్యూస్....:** తనకల్లు మండలపరిది లోని ముండ్లవారిపల్లి సచివాలయం పరిధి లోని ఏనుగుండుతండా నందు జన్ భగీదారి,సబసే దూర్ సబసే పెహలి కార్యక్రమము జరిగినది ఈ కార్యక్రమమునుద్దేశించి కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వీూఎజూా శ్రీ రమణ మాట్లాడుతూ శికిల్ సెల్ గురించి అనగా గుండ్రని ఎర్రరక్తాకణాలు ఉండటం మూలంగా శరీరానికి ఆక్సిజెన్ సమృద్ధిగా అందుతుందని కొడవలి ఆకారంలో ఉన్న ఎర్రరక్త నాల వల్ల శరీరానికి ఆక్సిజెన్ సరిగ్గా అందక రక్తహీనత బారిన పడి అనారోగ్యబారిన పడతారని అవిదముగా జరుగుటకు ముఖ్య కారణము జన్యుపరముగా గాని వంశపారపార్యము గా కానీ రావడానికి అవకాశం కలదు అని అవి గుర్తించి చికిత్స చేయించుకోవలయునని ఆ వ్యాధి పై అవగాహనను కల్పించారు. అంతే కాకా వూఎ వాక్సిన్ గురించి అవగాహనను కల్పించారు. అంతేకాకుండా అసంక్రిమిత వ్యాధుల గురించి అనగా మధుమేహము, రక్తపోటు, కాన్సర్, గుండె జబ్బుల గురించి,చిన్న వయస్సులో వివాహలు అనగా 18 సంవత్సరాల లోపు వివాహాలు జరగటం వల్ల కలుగు అనర్ధముల గురించి గిరిజన ప్రాంతము నందు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ శ్రీ రామ నాయక్, సచివాలయం సిబ్బంది ఆరోగ్య సిబ్బంది, ఆశాలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గోల్ షాట్ బాల్ జాతీయ స్థాయి పోటీలలో హరీష్ పాఠశాల విద్యార్థులు విజయం.



కదిరి మే 20 సీమ వార్త.

తెలంగాణ రాష్ట్రం లో 4వ గోల్ షాట్ బాల్ జాతీయ స్థాయి పోటీలలో కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్ల పల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాల విద్యార్థులు ప్రముఖ పాత్ర పోషించి విజయం సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎం.ఎస్. కిరణ్ తెలిపారు. గెలుపొందిన క్రీడాకారుణులను బుధవారం పాఠశాలలో సన్మానించారు. తెలంగాణ రాష్ట్రం ఆదిలాబాద్‌లో ఈనెల 10 నుండి 12వ తేదీ వరకు జరిగిన ఈ పోటీల్లో 24 రాష్ట్రాల జట్లు పాల్గొన్నాయని, వారిలో తమ పాఠశాల క్రీడాకారిణులు సత్తాచాటి విజయం సాధించడం గర్వకారణమన్నారు. భవిష్యత్తులో వీరు మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ద్వారా రైతులకు ఎరువులు పంపిణీ



మడకశిర మే 20 సీమ వార్త

పట్టణం లోని పెనుకొండ రోడ్డులో అనంతపురం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులను సరసమైన ధరలకు అందించాలన్న సత్సంకల్పంతో, శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎం. ఎస్. రాజు , మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, డి సి ఎం ఎస్ చైర్మన్, గార్ల సహకారంతో, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డా. శ్రీనివాసమూర్తి, టీడీపీ లీగల్ సెల్ జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీ రాధాకృష్ణ తో కలిసి బుధవారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి, కన్వీనర్ నాగరాజు, సింగిల్ విండో అధ్యక్షులు నరేష్ కన్నా, రాష్ట మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్, మున్సిపల్ మాజీ చైర్మన్ నరసింహ రాజ , పట్టణ జనరల్ సెక్రెటరీ తిమ్మరాజు ,జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి నాగేంద్ర, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ హనుమంతు మాజీ కౌన్సిలర్లు ఉమా శంకర్ , శ్రీనివాసులు , సీనప్ప , క్లస్టర్ కన్వీనర్ బేగార్లపల్లి రవి ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బద్రి, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు కాంత రాజు , , మార్కెట్ యార్డ్ చైర్మన్, . మరియు ఐటీడీపీ మారుతి యూనిట్ ఇన్చార్జి ఓం ప్రకాష్, బూత్ ఇంచార్జ్ హసీదుల్లా , అన్న క్యాంటీన్ మేనేజర్ వెంకట్ రాజు, వెంకటేష్ ,రామాంజి , డీలర్లు మూర్తి, సోము, నెట్ సెంటర్ సీనా పాల్గొన్నారు.

## వైకాపా రాష్ట్ర నాయకులకు ఘనంగా సన్మానం



మడకశిర మే 20 సీమ వార్త

నియోజకవర్గం లో బూత్ లెవెల్ స్థాయిలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరైన వైకాపా రాష్ట్ర నాయకులను బుధవారం పట్టణంలో గుడిబండ జడ్పిటిసి భూతరాజు, వైకాపా సీనియర్ నాయకుడు నారాయణ, రవి శేఖర్ రెడ్డి, కన్వీనర్ శ్రీరాములు ఘనంగా సన్మానించారు. బుధవారం పట్టణంలో బూత్ స్థాయి పై అవగాహన కార్యక్రమం నిర్వహించడానికి వచ్చిన చల్లా మధుసూదన్ రెడ్డి , వజ్ర భాస్కర్ రెడ్డి , జీను మహేష్ ని, శాలువాతో ఘనంగా సన్మానించిన వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలకప్ప, నాయకులు అశ్వర్ధ నారాయణ గుడిబండ జడ్పిటిసి భూతరాజు , తదితరులు ఘనంగా సన్మానించారు.

## కువైట్‌లో మండల అధ్యక్షుడికి ఘన సత్కారం



టి సుండుపల్లి మే 20 సీమ వార్త

టీడీపీ కువైట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మినీ మహానాడుకు విచ్చేసిన సుండుపల్లి మండల అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు ను కువైట్‌లోని మాలియా ప్రాంతంలోని స్పైసీ రెస్టారెంట్‌లో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుగవాసి యువసేన అధ్యక్షుడు కంచన రెడ్డిశేఖర్, టీడీపీ యూత్ కువైట్ అధ్యక్షుడు పఠాన్ ఖాదర్ ఖాన్, జనసేన కువైట్ అధ్యక్షుడు యర్రంశెట్టి హరి రాయల్, పృథ్వీరాజు, మస్తాన్, మొహ్మద్ ఆలీ, వేణు రాజు, తిరుపతి రాజు, నాగేంద్ర ప్రసాద్, శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చప్పిడి రమేష్ నాయుడు ను పూల బొకేలతో సన్మానించి గ్రామాభివృద్ధి, సామాజిక అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో బీబీకే స్పైసీ రెస్టారెంట్ యజమాని లక్ష్మిరెడ్డి, సుంకర నరేష్ పాల్గొన్నారు.

## బాల పురస్కార్‌కు దరఖాస్తులు ఆహ్వానం -- జూలై 31 వరకు గడువు

– రాష్ట్రీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన పిల్లలకు అవకాశం

పుట్టపర్తి, మే20 (సీమవార్త బ్యూరో) :-



ప్రతిభావంతులైన పిల్లలను సత్కరించేందుకు ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సత్యసాయి జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సాధికారత అధికారిణి, ఐసీడీఎస్ పీడీ ప్రమీల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక సేవ, సాంకేతిక విజ్ఞానం, విద్య, ధైర్య సాహసాలు, క్రీడలు, వ్యవసాయం, కళలు, సంగీతం, పెయింటింగ్, నూతన ఆవిష్కరణలు, నాయకత్వ లక్షణాలు తదితర విభాగాల్లో రాష్ట్రీయ, అంతర్జాతీయ స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచిన బాలబాలికలకు ఈ అవార్డులు ప్రదానం చేస్తారని వివరించారు. అర్హులైన పిల్లలు జూలై 31వ తేదీలోగా ష్ట్రజూం://ఖుఝతీఎం.ౌశీఙ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నియమించే కమిటీ దరఖాస్తులను పరిశీలించి ఎంపిక చేసిన వారికి వచ్చే ఏడాది జనవరిలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందజేస్తారని పీడీ ప్రమీల పేర్కొన్నారు.

## కళ్యాణ మండపం నిర్మాణానికి స్థల పరిశీలన

లేపాక్షి మే 20 సీమ వార్త :



హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు బుధవారం లేపాక్షి మండల కేంద్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి సంబంధించి టిటిడి అధికారులు సంబంధిత స్థల పరిశీలన చేసి నిర్మాణానికి ప్లాన్ సిద్ధం చేయడం జరిగింది. ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాలు మేరకు ఈ ప్రాంతంలోని ప్రజలకు అనుగుణంగా కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టడం జరుగుతుందని వివరించారు. తద్వారా పెళ్లిళ్లు, శుభకార్యాలు కళ్యాణమండపం ఉపయుక్తంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు వీరయ్య, మండల కన్వీనర్ అభిలాష్, మండల అధికార ప్రతినిధి ఆనంద్ కుమార్ తో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రాగులు కొనుగోలు కేంద్రం ప్రారంభం



లేపాక్షి 20 మే సీమ వార్త, మేజర్ న్యూస్:

మండల పరిధిలోని కల్లూరు రైతు సేవా కేంద్రంలో రాగులు కొనుగోలు కేంద్రాన్ని బుధవారంజిల్లా వ్యవసాయ అధికారి నారాయణ నాయక్ , సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణయ్య, మండల వ్యవసాయ అధికారిని శ్రీలత, టిడిపి మండల కన్వీనర్ అభిలాష, సింగిల్ విండో ప్రెసిడెంట్ నరసింహప్ప, ప్రారంభించారు. జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రాగులు పండించిన రైతులందరూ రైతు సేవా కేంద్రంలోని అధికారుల వద్ద తమ వివరాలను నమోదు చేసుకోవాలి అని తెలిపారు. అలాగే రైతులు పండించిన రాగులను ప్రాథమిక వ్యవసాయ కేంద్రం ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని, గరిష్టంగా ఒక రైతు ఎకరాకు 18 క్వింటాలు చోపున్న కొనుగోలు జరుగుతుందని, ఒక క్వింటాలు రాగులను 4886 రూపాయలు మద్దతు ధరతో కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. మండలం లో రాగులు పండించిన రైతులం దరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సెక్రటరీ కృష్ణారెడ్డి, రైతులు ,స్థానిక నాయకులు,రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## త్రాగు నీటి పైపు లైన్ లకు మరమ్మతులు చేయించిన పంచాయతీ సెక్రటరీ

మడకశిర మే 20 సీమ వార్త



మండల పరిధిలోని గౌడనహళ్లి పంచాయతీ జమ్మానిపల్లి గ్రామం లో నూతన విద్యుత్ స్థంబాల నిర్మాణం కొరకు ఏర్పాటు చేసే క్రమం లో త్రాగు నీటి పైపు లైన్ మరమ్మత్తుకు గురైనందుకు క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు పంచాయతీ సెక్రటరీ అశోక్ కు దృష్టి కి తీసుకెళ్లి తెలియజేయడం తో త్రాగునీటి సమస్య లేకుండా జేసీబీ ద్వారా నూతన విధ్యుత్ స్థంబాల నిర్మాణం కొరకు గుంతలు త్రవ్వి పైపు లైన్ లీకేజీలకు మరమ్మత్తులు చేయించారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వర్ష ప్రభావిత ప్రాంతాలను సందర్శించి పరిశీలించిన ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి

బళ్లారి, మే 20 సీమవార్త:



మంగళవారం నాడు నగరంలో కురిసిన భారీ వర్షం కారణంగా దెబ్బతిన్న లోతట్టు ప్రాంతాలను నగర ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి బుధవారం సాయంత్రం సందర్శించి పరిశీలించారు. గాంధీనగర్ మార్కెట్, పార్వతీ నగర్, వాల్మీకి సర్కిల్ సమీప ప్రాంతం, బండిమోటే, 9వ వార్డులోని ఉర్దూ పాఠశాల వద్ద ఉన్న కాలువ, అలాగే 9, 16, 17 వార్డులను అనుసంధానించే ప్రధాన కాలువను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా కార్పొరేషన్ సభ్యులు రామాంజనేయ, జబ్బర్; కాంగ్రెస్ నాయకులు హొన్నప్ప, హగరి గోవింద, రసూల్, రాము, ప్రదీప్; అధికారులు మల్లనగౌడ, గోవర్ధన్, మహేష్, శ్రీనివాస్, వీరేష్, శ్రీనాథ్, మునాఫ్ పటేల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా యువ న్యాయవాది కేసి చంద్రమౌళి

ధర్మవరం రూరల్ మే 20 సీమవార్త :



ధర్మవరం అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టుకి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా యువ న్యాయవాది కేసి చంద్రమౌళి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ న్యాయవాద వృత్తిని బ్రతుకుతెరువు కోసం కాకుండా నమ్మిన సిద్ధాంతం కోసం న్యాయాన్ని గెలిపించేలా చిట్టచివరి బాధితుడికి న్యాయం జరిగేలా ప్రభుత్వం తరపున నిలబడి తక్షణ న్యాయ సేవలను అందిస్తానని తెలిపారు. తాను 16 సంవత్సరాలుగా న్యాయవృత్తిలో ఉన్నానని, ఎంతో మంది కచ్చిదారులకు న్యాయం చేకూర్చాలని తెలిపారు. 16 సంవత్సరాలుగా నా సేవలు కొనసాగిస్తూ 2010 సంవత్సరంలో న్యాయవృత్తిలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కోర్టులోని న్యాయవాదులందరూ కూడా కేసీ చంద్రమౌళికి అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

# హైకోర్టు న్యాయవాది అంజన్ రెడ్డి పై మంత్రి అనుచరుల దాడిపై తీవ్ర నిరసన

**- కర్నూలు రౌడీలపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్.**

**ధర్మవరం రూరల్ మే 20 సీమవార్త :**

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మంత్రి సత్య కుమార్ యాదవ్ పిఏ హరీష్ బాబు తో పాటు ఆరు మంది హైకోర్టు న్యాయవాది అంజన్ రెడ్డి పై దాడి చేసిన ఘటన దారుణమని మంత్రి అనుచరులను, దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని అంజన్ రెడ్డి సోదరుడు సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కళా జ్యోతి సర్కిల్ లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద తీవ్ర నిరసన తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి అనుచరుల ఆగడాలు ధర్మవరం పట్టణంలో పిచ్చిమీరుతున్నాయని, అరికట్టాల్సిన ప్రజా ప్రతినిధులే ఏమి చేయలేకపోవడం దారుణమన్నారు. కర్నూల్ రౌడీలను నియంత్రించకపోతే తిరిగి ధర్మవరంలో ఫ్యాక్షనికు ప్రోత్సహించినట్లు అవుతుందని వారు తెలిపారు. అంతేకాకుండా పట్టణానికి స్థానికేతరులు వచ్చి స్థానికులపై దౌర్జన్యం దాడులు చేసే సహించేది లేదని వారు హెచ్చరించారు. అతి త్వరలో తరిమి తరిమి కొడతామని వారి హెచ్చరించారు. అంజన్ రెడ్డి సోషల్ మీడియా ద్వారా విమర్శిస్తే తప్పు ఏంటని ప్రశ్నించారు. దాన్ని అడిగే పద్ధతిలో అడగాలని గాని, దాడులు ఎలా చేస్తారు అని వారు తీవ్రంగా విమర్శించారు. ధర్మవరం ప్రజలు మంత్రిని ఎంతగానో నమ్మి ఓటు వేసి గెలిపిస్తే ఆయన ఇక్కడ కర్నూలు నుంచి పెట్టడం సమంజసం కాదని తెలిపారు. అమాయకులైన బిజెపి మహిళలను హనీ ట్రాప్ లో బదరాయించడం జరిగిందని వారు గుర్తు చేశారు. హనీ ట్రాప్ పై సి బి సి ఐ డి ద్వారా విచారణ జరిపితే అన్ని బయటకు పడతాయని తెలిపారు. ఏది ఏమైనా అంజన్ రెడ్డికి న్యాయం జరిగేంత వరకు మా పోరాటాలు



కొనసాగిస్తామని తెలిపారు. మంత్రి అనుచరుల యొక్క ఆగడాలు, దౌర్జన్యాలు నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని, ఏదో ఒక రోజు తిరగబడే రోజు వస్తుందని వారు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు చూడగల గిరిధర్ చిలకం సూర్యనారాయణ రెడ్డి ,సేక్షావలి, వీరన్న, రాము, నారాయణస్వామి, గందిమినేని నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తనకల్లు మండలంలో 15 ఎస్సీ గ్రామాలకు స్మశాన వాటికలు మంజూరు

**...ధ్రువపత్రాలు అందజేసిన తహసిల్దార్ క్రాంతి కుమార్**

**పుట్టపర్తి మే 20 (సీమవార్త బ్యూరో) :-**



శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలంలోని 15 ఎస్సీ గ్రామాలకు స్మశాన వాటికలను మంజూరు చేస్తూ, బుధవారం తహసీల్దార్ క్రాంతి కుమార్ స్కెచ్, సరిహద్దులతో కూడిన స్థల ధ్రువపత్రాలు జారీ చేశారు. డివిఎంసి మెంబర్, మానవ హక్కుల సంరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చెరుకూరి గంగులయ్య అభ్యర్థన మేరకు, కదిరి ఉప కలెక్టర్ (ఆర్డీవో)ఆదేశాలతో తహసీల్దార్ క్రాంతి కుమార్, ఉప తహసీల్దార్ మల్లికార్జున ప్రత్యేక చొరవ తీసుకున్నారు. జిల్లాలోనే మొదటిసారిగా ఒకే మండలంలో 15 గ్రామాలకు స్మశాన వాటికలు మంజూరయ్యాయి. మిగిలిన గ్రామాలకు కూడా త్వరలో మంజూరు చేస్తామని తహసీల్దార్ తెలిపారు. ఇటువంటి పనులు చరిత్రలో నిలిచిపోతాయని, మరణించిన తర్వాత చూపే స్వర్గధామం ఇదని డాక్టర్ గంగులయ్య పేర్కొన్నారు. ఈ అధికారులను ప్రజలు జీవితాంతం గుర్తుంచుకుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కన్వీనర్ తోపు పారేశు, డివిఎంసి సభ్యులు బస్సెట్టి రవీంద్ర, దంపట్ల కొండయ్య, జిల్లా కార్యదర్శి కోటకొండ క్రిష్టప్ప,బి.శంకరనారాయణ తదితరులు పాల్గొని ఆర్డీవో, తహసీల్దార్, డిప్యూటీ తహసిల్దార్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**- నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు**

**ధర్మవరం రూరల్ మే 20 సీమవార్త :**

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎండి ఇచ్చిన మెమరాండంలోని సమస్యలను పరిష్కారం కొరకు రెండు రోజులు డిమాండ్స్ డే భాగంగా మొదటి రోజున ఎన్ఎంయూ ఏ డిపో సెక్రటరీ మధుసూదన్ ఆధ్వర్యంలో ఉదయం మొదటి సర్వీస్ నుండి డిమాండ్స్ బ్యాడ్జిను ధరించి నిరసన, గేట్ మీటింగ్ నిర్వహించారు. అనంతరం జోనల్ నాయకులు శేఖర్, ఏఎస్ రావు రీజినల్ నాయకులు ముత్యాలప్ప మోహన్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ బస్సులను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయాలి అని ఆర్టీసీ సిబ్బందితోనే నిర్వహించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలిపారు. శ్రీ శక్తి బస్సులలో జీరో టికెట్టు ఇచ్చే విధానాన్ని నిలుపుదల చేసి మిగతా ప్రయాణికులకు టికెట్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకొని సిబ్బందిపై పని భారం తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. పిఆర్సి కమిటీలు నియమించి ఐఆర్ ను వెంటనే ప్రకటించాలని పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలు అరియర్స్ లీవ్ ఎన్కాష్మెంట్ వెంటనే ప్రకటించాలని తెలిపారు. ప్రయాణికులకు సరిపడా కొత్త బస్సులను వెంటనే కొనుగోలు చేసి అన్ని కేటగిరీల్లో ఖాళీలను భర్తీ చేయాలని తెలిపారు. ఏపీపీ టీడీ ఉద్యోగులను ఈ హెచ్ ఎస్ నుండి మినహాయించి గతంలో ఆర్టీసీ నందు ఉన్న వైద్య



సదుపాయమును అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగప్ప గ్యారేజ్ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్ ,హరికృష్ణ డిపో అధ్యక్షుడు గోపాలప్ప, ట్రెజరర్ వైవిఆర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఖాన్, ఏడీసీ శ్రీనివాసులు, ఎన్సీజీ రావు తదితరులు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ లో పరిటాల శ్రీరామ్ దృష్టికి పలు సమస్యలు



**ధర్మవరం రూరల్ మే 20 సీమవార్త :**

పట్టణంలోని పలు కాలనీవాసులు తాగునీరు రావడంలేదని రోడ్లు లేవని వీధిలైట్లు వెలగడం లేదని తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్కి ప్రజా దర్బార్ కార్యక్రమంలో విన్నవించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యల్ని శ్రీరామ్ తో చెప్పుకున్నారు. ప్రజలతో ఓపిగ్గా మాట్లాడుతూ అర్జీలు స్వీకరించారు. ఇందులో ప్రధానంగా తాగునీరు, వీధి లైట్లు, రోడ్లు, డ్రైనేజీలతో పాటు ఇంటి స్థలం వివాదాలు వంటి వాటిపై అర్జీలు వచ్చాయి. కొన్ని సమస్యలను అక్కడికక్కడే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చొరవ చూపారు. మరికొన్ని సమస్యలను సంబంధిత శాఖ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల విషయంలో ఈ ప్రభుత్వం వేగంగా స్పందిస్తుందని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు. ప్రజలు ఎక్కడా ఇబ్బందులు పడకూడదని.. ఎప్పటికప్పుడు వారి సమస్యలు తెలుసుకునేందుకే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మరోవైపు పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించబోయే మహానాడుకి సంబంధించి చర్చించారు. పొదుపు చర్యల్లో భాగంగా ఈసారి హైబ్రీడ్ విధానంలో మహానాడు నిర్వహిస్తున్నట్లు శ్రీరామ్ తెలిపారు. భారీ జన సమీకరణకు బదులుగా సాంకేతికతను వినియోగిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులను అనుసంధానించే విధంగా ఈసారి మహానాడును ఉంటుందన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో పరిమిత సంఖ్యలో నేతలు ప్రత్యక్షంగా పాల్గొంటారని.. జిల్లాలు, నియోజకవర్గాలు, క్లస్టర్ల స్థాయిలో నాయకులు, కార్యకర్తలు వర్చువల్ విధానంలో హాజరుకావాల్సి ఉంటుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని క్లస్టర్ల పరిధిలో నాయకులు ఈ కార్యక్రమంలో వర్చువల్ విధానంలో పాల్గొనాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి మహానాడును వీక్షించేలా పార్టీ ఏర్పాట్లు చేస్తోందని దీనికి అంతా సిద్ధం కావాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు.

# ఉపాధి హామీ సమస్యల పరిష్కారానికి కూలీల నిరసన

**- ఉపాధి హామీ పథకంలో సమస్యలు పరిష్కరించాలి**

**...వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్.**

**పుట్టపర్తి మే20 (సీమవార్త బ్యూరో) :-**

రాష్ట్రంలో ఉపాధి హామీ పనుల్లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల్లోని చెర్లోపల్లి, జానకంపల్లి, లోచర్ల గ్రామ సచివాలయాల వద్ద నిరసనలు చేపట్టారు. ఈ మేరకు బుధవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ యాంత్రీకరణ వల్ల గ్రామాల్లో పనులు లేక వలసలు పెరిగాయని, వాటిని ఆపేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం తెచ్చారని తెలిపారు. కేంద్రం కొత్త చట్టంతో పని దినాలు 125కు పెంచినా నిధులు తగ్గించిందని, గతంలో కేంద్రం 9వేల కోట్లు, రాష్ట్రం వెయ్యి కోట్లు ఇచ్చేదని, ఇప్పుడు రాష్ట్రం 4వేల కోట్లు ఇస్తేనే కేంద్రం 6వేల కోట్లు ఇస్తామంటోందని విమర్శించారు. నిధులు లేవంటూ రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేస్తోందని, ఇది కూలీలను దగా చేయడమేనని ఆరోపించారు.

**ప్రధాన డిమాండ్లు:**
రాష్ట్రానికి 10వేల కోట్లు కేటాయించాలి, వేసవి భత్యం కొనసాగించాలి, 30 రోజులు పనిచేసిన కుటుంబానికి పనిముట్లు, ప్రతి బృందానికి గుడారం, వైద్య పెట్టె ఇవ్వాలి, పనిలో మరణిస్తే 10 లక్షల పరిహారం ఇవ్వాలి, పేస్ యాప్, రెండు పూటల పని రద్దు చేయాలి, కుటుంబానికి 200 రోజుల పనికి రోజుకు 700 రూపాయల వేతనం ఇవ్వాలి, పని ఇవ్వకపోతే నిరుద్యోగ భృతి చెల్లించాలి. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పైపల్లి గంగాధర్, ఉపాధి కూలీలు కొండయ్య, లక్ష్మమ్మ, నారాయణ, సరోజమ్మ, కాంతమ్మ, సురేష్, వెంకట లక్ష్మమ్మ, శోభారాణి, రమేష్ తదితరులు



పాల్గొన్నారు.

## జిల్లాను ప్రగతి బాటలో నిలపాలి

**--- జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**



**పుట్టపర్తి, మే20 (సీమవార్త బ్యూరో) :-** శ్రీ సత్యసాయి జిల్లాను అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని దృశ్య సమావేశ మందిరంలో ఏప్రిల్ నెల స్వచ్ఛ భారత్ కార్యక్రమం ప్రగతి క్రమాంకాలను వెల్లడించారు. జిల్లాలోని 32 మండలాలకు గాను 84 మార్కులతో మడకశిర, అమరాపురం మండలాలు సంయుక్తంగా మొదటి స్థానంలో నిలిచాయి. రొల్లా 83 మార్కులతో రెండో స్థానం సాధించింది. 65 మార్కులతో హిందూపురం చివరి స్థానంలో ఉంది. 467 గ్రామ పంచాయతీల పరిధిలో సగటున 76 మార్కుల ప్రగతి నమోదైంది. జిల్లా మొత్తం బహిరంగ మలవిసర్జన రహిత అదనపు హోదాను వంద శాతం సాధించగా, ఇంటింటికీ చెత్త సేకరణ 59.62 శాతంగా ఉంది. వెనుకబడిన మండలాలు వేగంగా పనిచేయాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలపై ప్రజల నుంచి 17,159 అభిప్రాయాలు సేకరించారు. హిందూపురం 8,332 అభిప్రాయాలతో మొదటి స్థానంలో ఉండగా, ధర్మవరం 4,499, కదిరి 2,047, పుట్టపర్తి 1,168, మడకశిర 707, పెనుకొండ 406 అభిప్రాయాలతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ప్రధానమంత్రి ఉచిత సౌర విద్యుత్తు పథకం కింద జిల్లాలో 45,428 దరఖాస్తులు నమోదు కాగా 45,407 దరఖాస్తులకు అర్హత అనుమతులు లభించాయి. 13,356 మంది లబ్ధిదారులు సరఫరాదారులను ఎంచుకోగా 3,366 సౌర విద్యుత్తు పనులు పూర్తయ్యాయి. 1,108 మందికి రాయితీ సొమ్ము ఖాతాల్లో జమ అయింది. తుది తనిఖీలో ఉన్న 243 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే వ్యతిరేక వార్తలపై అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదికలు ఇవ్వాలని, తీసుకున్న చర్యలను మాధ్యమాలకు తెలియజేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య తదితరులు ఉన్నారు.

# రోడ్లు, వీధి లైట్లు, తాగునీరు పై ఎక్కువ ఫిర్యాదులు







**- ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ వద్ద ప్రజల విజ్ఞప్తులు**

**- ప్రజా దర్బార్ కార్యక్రమంలో శ్రీరామ్ దృష్టికి పలు సమస్యలు**

**- టీడీపీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం**

**- మహానాడుకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపు**

**ధర్మవరం రూరల్ మే 20 సీమవార్త :**

మా కాలనీలో గత కొన్ని రోజులుగా తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నాం.. రాత్రైతే వీధి లైట్లు లేక బయటకు రావాలంటేనే భయపడుతున్నాం.. ఇదీ ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ దృష్టికి వచ్చిన సమస్యలు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో శ్రీరామ్ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యల్ని శ్రీరామ్ తో చెప్పుకున్నారు. ప్రజలతో ఓపిగ్గా మాట్లాడుతూ అర్జీలు స్వీకరించారు. ఇందులో ప్రధానంగా తాగునీరు, వీధి లైట్లు, రోడ్లు, డ్రైనేజీలతో పాటు ఇంటి స్థలం వివాదాలు వంటి వాటిపై అర్జీలు వచ్చాయి. కొన్ని సమస్యలను అక్కడికక్కడే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చొరవ చూపారు. మరికొన్ని సమస్యలను సంబంధిత శాఖ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల విషయంలో ఈ ప్రభుత్వం వేగంగా స్పందిస్తుందని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు. ప్రజలు ఎక్కడా ఇబ్బందులు పడకూడదని.. ఎప్పటికప్పుడు వారి సమస్యలు తెలుసుకునేందుకే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మరోవైపు పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించబోయే మహానాడుకి సంబంధించి చర్చించారు. పొదుపు చర్యల్లో భాగంగా ఈసారి హైబ్రీడ్ విధానంలో మహానాడు నిర్వహిస్తున్నట్లు శ్రీరామ్ తెలిపారు. భారీ జన సమీకరణకు బదులుగా సాంకేతికతను వినియోగిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులను అనుసంధానించే విధంగా ఈసారి మహానాడును ఉంటుందన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో పరిమిత సంఖ్యలో నేతలు ప్రత్యక్షంగా పాల్గొంటారని.. జిల్లాలు, నియోజకవర్గాలు, క్లస్టర్ల స్థాయిలో నాయకులు, కార్యకర్తలు వర్చువల్ విధానంలో హాజరుకావాల్సి ఉంటుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని క్లస్టర్ల పరిధిలో నాయకులు ఈ కార్యక్రమంలో వర్చువల్ విధానంలో పాల్గొనాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి మహానాడును వీక్షించేలా పార్టీ ఏర్పాట్లు చేస్తోందని.. దీనికి అంతా సిద్ధం కావాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు..

## నేడు సోలార్ రూప్ టాప్ పై అవగాహన కార్యక్రమం

మడకశిర మే 20 సీమ వార్త



నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు , రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు శ్రీనివాస్ మూర్తి , ఆదేశాల మేరకు గుడిబండ మండలం సింగల్ విండో అధ్యక్షులు మద్దన్నకుంటప్ప , మండల కన్వీనర్ లక్ష్మి నరసప్ప అధ్యక్షతన రూఫ్ టాప్ సోలార్ కొరకు ప్రభుత్వశీ అందిస్తున్న ఉచిత సబ్సిడీ వాటి వల్ల కలుగు ఉపయోగలు ఏంటి అని క్లుప్తంగా వివరించుటకు "+ూ జుచీజు=ౖ"సోలార్ కంపెనీ ఎండి అనిల్ గురువారం విజయవాడ నుండి మన గుడిబండ కు వస్తున్నారు. కావున రేపు ఉదయము 11:45 గంటలకు గుడిబండ లో న్యాయవాది శివకుమార్ ఇంటి దగ్గర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కావున అందరు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ క్లస్టర్ ఇంచార్జ్ బాలేపల్లి రాజు తెలిపార.

## వేసవి శిక్షణ క్రీడారంగం జూడో

– జూడో కోచ్ ఇనాయత్ భాష

ధర్మవరం రూరల్ మే 20 సీమవార్త :



పట్టణంలోని జీవి ఈ జెడ్పిజిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ కళాజ్యోతి సర్కిల్ లో గల బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించినటువంటి వేసవి శిక్షణ శిబిరం లో జూడో కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది అని జూడో కోచ్ ఇనాయత్ భాషా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ .స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి వేసవి శిక్షణ శిబిరం ఈనెల మే 01 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం క్రీడాకారులకు ప్రతిరోజు ఆరోగ్యంగా ఉండాలని పిల్లలకు చిక్కిలు కూడా పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. ఏ క్రీడకి ఆ క్రీడల పట్ల సంబంధించిన మెటీరియల్ అందజేయడం జరిగిందన్నారు. జూడో డ్రెస్ అండ్ ఫిట్నెస్ సంబంధించిన మెటీరియల్ ఇవ్వడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమం శ్రీ సత్యసాయి జిల్లా డిఎస్డివో కిషోర్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు గ్రామీణ ప్రాంతం నుండి క్రీడాకారులను అలానే వారికి సంబంధించిన ఇక్యూప్మెంట్స్ కూడా ప్రభుత్వం అందజేయడం జరిగింది అన్నారు. పిల్లలు జాతీయ అంతర్జాతీయ స్థాయికి రాణించేలా సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన క్రీడ రంగాలకు అలానే క్రీడల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయి సంబంధించిన సర్టిఫికెట్స్ స్పోర్ట్స్ కోటాలో ప్రతి ఒక్కరికి మూడు శాతం పర్సెంట్ రిజర్వేషన్ కూడా ఉంటుంది అని తెలిపారు. చదువులు పట్ల అలానే ఉద్యోగం పట్ల కూడా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేస్తూ అలానే ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడారంగంలో ఉండడం వలన ఆరోగ్యంగా ఉండడమే కాకుండా ఆత్మరక్షణ ఆత్మస్ ధైర్యం మానసిక ఉల్లాసం కలిగి కలిగి ఉంటుందని తెలిపారు.

## ఘనంగా Jr. NTR గారి జన్మదిన వేడుకలు





తనకల్లు, మే 20 సీమ వార్త న్యూస్....

Jr. NTR గారి జన్మదినం సందర్భంగా, అమడగూరు మండలం, గాజుల వారి పల్లి నందు గల శ్రీ మాతృ శ్రీ వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జూనియర్ యన్ టీ ఆర్ ఫ్యాన్స్ మాట్లాడుతూ వృద్ధులన్న, అనాధలు, పేదవారన్నా యన్ టీ ఆర్ కు ఎనలేని ప్రేమని వారు అన్నారు అందుకే ఆయన జన్మదిన వేడుకలు వీరి మధ్యలో చేసి వారి కళ్ళలో ఆనందం, వారి ఆశీసులను మా అభిమాన నాయకుడు జూనియర్ యన్ టీ ఆర్ కు ఈ రోజు అందించాము అన్నారు. వీరి మధ్యలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకొని ఆనందం వ్యక్తం చేశారు.వృద్దులు అందురు కేకు కోసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేసి జూనియర్ యన్ టీ ఆర్ పదికాలాల పాటు నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో ఉండలాని వారు దీవించి కేకు కట్ చేసి స్వీట్స్ పంచుకొన్నారు. వృద్ధులందరికి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తెలుగుయువతనాయకులు మహబూబ్ షేక్, కో క్లస్టర్ ఇంచార్జి ప్రశాంత్ నాయుడు, యూనిట్ లి ఇంచార్జి నారె రఘు, జగదీష్ నాయుడు,కుంచె నవీన్, షరీఫ్, చరిత, నరేష్ నాయుడు, మణికంఠ, నితిన్ నాయుడు, వెంకటేష్,సుహెల్ తదితరులు పాల్గొన్నారులి

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

లేపాక్షి మే 20 సీమ వార్త :



లేపాక్షి లో వెలసిన శ్రీ వీరభద్రాలయం అర్చకులు శ్రీనివాసులు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం లేపాక్షి లోని ఆర్జెహెచ్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వ హిస్తున్నారు. ఈ కళ్యాణోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు లేపాక్షి పెద్దలు హాజర య్యారు. స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవ పేతంగా జరిగింది. స్వామివారి కల్యాణాన్ని కనులారా వీక్షించి మంత్రముగ్ధులయ్యారు. స్వామి వారి ఇలవైకుంఠంలో కళ్యాణం ఏ విధంగా జరిగిందో అదే విధంగా వేద పండితులు నిర్వహించారు. కళ్యాణోత్సవం అనంతరం మహిళలు స్వామి అమ్మవార్లను దర్శించుకోవడం జరిగింది.

# ప్రమాద సమయాల్లో ప్రాణాల రక్షణ కోసం పరిశ్రమలలో మాక్ డ్రిల్ అవసరం: డీఎస్పీ జి.ఎం. తిప్పేస్వామి

బళ్ళారి, మే 20 సీమవార్త:





పరిశ్రమలు, ఫ్యాక్టరీలలో ఆకస్మిక అగ్నిప్రమాదాలను ఎదుర్కోవడానికి, ప్రజా ఆస్తి నష్టాన్ని నివారించడానికి, అత్యవసర సమయాల్లో ప్రజలను, సిబ్బందిని రక్షించడానికి విపత్తు నిర్వహణపై మాక్ ప్రదర్శన అవసరమని బళ్లారి డీఏఆర్ డీఎస్పీ జి.ఎం. తిప్పేస్వామి అన్నారు. జిల్లా యంత్రాంగం, జిల్లా విపత్తు నిర్వహణ అథారిటీ, హోం గార్డ్, పౌర రక్షణ, అగ్నిమాపక మరియు అత్యవసర సేవల శాఖల సహకారంతో బళ్లారి తాలూకాలోని అమరపుర గ్రామంలోని డీఎం గ్లోబల్ క్లోతింగ్ కంపెనీ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన విపత్తు నిర్వహణ మాక్ ప్రదర్శనలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు. అతి తక్కువ సమయంలో, అతి తక్కువ నష్టంతో ప్రజలను కాపాడటమే ఈ మాక్ ప్రదర్శన ప్రధాన లక్ష్యం. ఇలాంటి సందర్భాల్లో తక్షణ చర్యలు, వివిధ శాఖల సమన్వయం కూడా అవసరమని ఆయన అన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు ఫ్యాక్టరీ భద్రతా సిబ్బంది పాత్ర చాలా కీలకం. అలారం మోగిన వెంటనే, సిబ్బంది ర్యాలీ పోస్ట్ వద్ద ఎలా గుమిగూడాలి, ఫ్యాక్టరీకి ఎడమ, కుడి, ముందు మరియు ప్రధాన గేట్ల వద్ద ఎవరు విధుల్లో ఉండాలి అనే విషయాలపై ఒక చార్ట్ సిద్ధంగా ఉండాలని ఆయన వివరించారు. ఉక్రెయిన్, ఇరాన్ మరియు ఇజ్రాయెల్‌లోని పరిస్థితుల వంటి ఇటీవలి ప్రపంచ సంఘటనలను చూసినప్పుడు, అగ్నిమాపక భద్రత మరియు విపత్తు నిర్వహణ మాక్ డ్రిల్స్ యొక్క ప్రాముఖ్యత మనకు తెలుస్తుందని హోం గార్డ్ జిల్లా కమాండర్ వై. షేక్ సాబ్ అన్నారు. ఇది కేవలం ఒక డ్రిల్ మాత్రమే కాదని, దేశ భద్రత మరియు భవిష్యత్తుకు ఇది ఒక పటిష్టమైన పునాది అని ఆయన అన్నారు.



ఒకవైపు భూకంపాలు, వరదల వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తుండగా, మరోవైపు యుద్ధాల వంటి మానవ నిర్మిత విపత్తులు తలెత్తినప్పుడు, ఇటువంటి చిన్న మాక్ డ్రిల్స్ మన ప్రాణాలను కాపాడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విపత్తు నిర్వహణ అథారిటీ నిపుణుడు పరమేశ్ మాట్లాడుతూ, పౌరుల భద్రత మరియు సంసిద్ధతను తనిఖీ చేయడానికి సంవత్సరానికి రెండుసార్లు (ఏప్రిల్ మరియు నవంబర్‌లలో) వైమానిక దాడులు మరియు బ్యాక్ అవుట్ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మాక్ డ్రిల్‌లో, గాయపడిన వారిని వెంటనే సురక్షిత ప్రదేశానికి తరలించి ప్రథమ చికిత్స అందించడం, శాంతిభద్రతలను కాపాడటం, మరియు ఆరోగ్య దృష్ట్యా తీసుకోవలసిన అత్యవసర చర్యలను ఆచరణాత్మకంగా ప్రదర్శించి చూపించారు.

అగ్నిమాపక దళం మరియు హోం గార్డులు సంయుక్తంగా నిర్వహించిన వివిధ సహాయక చర్యల ప్రదర్శనను ప్రజలు ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా బళ్లారి తాలూకా ఉప తహసీల్దార్ వినాయక గౌడ, హోంగార్డు అధికారి హెచ్. తిప్పేస్వామి, అగ్నిమాపక మరియు అత్యవసర సేవల శాఖ అధికారి హనుమాన్ గౌడ (పోలీసు పాటిల్), చేనేత మరియు వస్త్ర పరిశ్రమల శాఖ ఉప సంచాలకుడు మహంతేష్ కంచినమఠ్, జిల్లా ఉపాధి అధికారి హట్టప్ప, వివిధ శాఖలకు చెందిన జిల్లా మరియు తాలూకా స్థాయి అధికారులు, ప్రజలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# పట్టణములో కార్పొరేట్ ఆర్టికల్ చైన్ లెన్స్ కార్ట్ ఏర్పాటు చేస్తే తీవ్రంగా పరగనిస్తాం.

ధర్మవరం రూరల్ మే 20 సీమవార్త :



పట్టణంలో కార్పొరేట్ ఆప్టికల్ చైన్ లెన్స్ కాటును ఏర్పాటు చేయాలన్న ప్రయత్నం పై స్థానిక వ్యాపార వర్గాల్లో తీవ్ర నిరసన వ్యక్తం అయింది. ఈ నిరసనలో పట్టణంలోని వివిధ వ్యాపార సంఘాలు ఐక్యంగా పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించాయి. అదేవిధంగా వీరి నిరసన కార్యక్రమానికి రాష్ట్ర బీసీ మహిళ అధ్యక్షురాలు, సంకారపు జయ శ్రీ, వస్త్ర వ్యాపారుల సంఘం అధ్యక్షులు గిర్రాజు రవికుమార్, కోటి వెంకటేష్, కిరాణా వ్యాపారస్తులు, మొబైల్ అండ్ ఎలక్ట్రానిక్స్ వ్యాపార సంఘాల ప్రతినిధులు, ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షుడు కుళ్లాయప్ప, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సాకే వినయ్, ఆర్ఎస్పి పార్టీ నాయకులు మంజుల నరేంద్ర, వామపక్ష నాయకులు సిపిఐ సిపిఎం పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొని స్థానిక వ్యాపారులకు సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా సంఘీభావం తెలిపిన వారు మాట్లాడుతూ స్థానిక ఆప్టికల్ వ్యాపారులు ధర్మవరంలో 200 కుటుంబాలు నేరుగా ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని, అలాగే ఉద్యోగులు టెక్నీషియన్లు ఇతర అనుబంధ రంగాల వారితో కలిపితే 2000 మంది వరకు పరోక్షంగా ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఇలాంటి ఈ పరిస్థితుల్లో పెద్ద కార్పొరేట్ సంస్థ ప్రవేశిస్తే చిన్న వ్యాపారాలు నిలబడలేక మూతపడే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మా చిన్న ఆప్టికల్స్ దుకాణాల ఆదాయంతోనే మా పిల్లల చదువులు కుటుంబాల జీవనం కొనసాగుతోందని తెలిపారు. అభివృద్ధి పేరుతో చిన్న వ్యాపారాలను నాశనం చేయడం సమంజసం కాదని, ప్రజా ప్రతినిధులకు ఓట్లు వేసి గెలిపించుకున్న తర్వాత స్థానిక ప్రజలకు తీవ్రమైన అన్యాయం జరుగుతూ ఉంటే కాపాడవలసిన బాధ్యత ప్రజాప్రతినిధులపై అధికారులపై ఉందని వారు స్పష్టం చేశారు. కావున తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో లెన్స్ కార్టు ధర్మవరంలోకి రావాలని ప్రయత్నిస్తే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం మా నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపిన అందరికీ కూడా వారు పేరుపేరునా అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆప్టికల్స్ అసోసియేషన్ ప్రతినిధులు సురేష్, శ్రీకాంత్ రెడ్డి ,హరికృష్ణ, శివా, ఆసీఫ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ విద్యుత్ తీగలకు మూగజీవాలు బలి..

...చర్యలు తీసుకోవాలని బసంపల్లి గ్రామస్తుల డిమాండ్

చెరువులో అక్రమ బోర్లు, మోటార్లతో నీటి ఎద్దడి

పుట్టపర్తి మే20 (సీమవార్త బ్యూరో) :-





శ్రీ సత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం బసంపల్లి చెరువులో కొందరు రైతులు అక్రమంగా బోర్లు, మోటార్లు ఏర్పాటు చేసుకుని నీటిని తోడేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అక్రమ బోర్లకు వేసిన విద్యుత్ తీగలు చెరువులోనే ఉండటంతో నీరు తాగేందుకు వెళ్లిన గొర్రెలు కరెంట్ షాక్‌కు గురై మృత్యువాత పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న, మొన్న గొర్రెల కాపరి మూగజీవాలను నీరు తాగించేందుకు చెరువులోకి తీసుకెళ్లగా విద్యుత్ తీగలకు తగిలి ఒక గొర్రె అక్కడికక్కడే చనిపోయిందని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే చెరువు ఆయకట్టుకు వెళ్లాల్సిన నీరు తగ్గిపోయి పంట పొలాలకు, గ్రామంలో తాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోయారు. గతంలో పలుమార్లు అర్జీలు ఇచ్చినా చర్యలు లేవని మండిపడ్డారు. బహిర్భూమికి కూడా ప్రజలు చెరువు వైపే వెళ్తుంటారని, అక్రమ విద్యుత్ తీగల వల్ల ప్రజల ప్రాణాలకు కూడా ముప్పు ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. వాల్టా, విద్యుత్, నీటిపారుదల శాఖ అధికారులు వెంటనే స్పందించి చెరువులోని అక్రమ బోర్లు, మోటార్లు, కరెంట్ తీగలను శాశ్వతంగా తొలగించాలని, నీటి ఎద్దడిని నివారించి మూగజీవాలకు, ప్రజలకు రక్షణ కల్పించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు.

## విబిజి రాంజీ చట్టానికి వ్యతిరేకంగా ఏఐకే కెఎంఎస్ కార్యకర్తల ప్రతిఘటన

బళ్లారి, మే 20 సీమవార్త :




వి బి జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని, అలాగే NREGA పథకాన్ని తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐకే కెఎంఎస్ రైతు సంఘం కురుగోడు పట్టణంలో నిరసన తెలిపింది. ఈ సందర్భంగా వారు తాలూకా కార్యనిర్వాహక అధికారుల ద్వారా ప్రధానమంత్రికి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సంఘం జిల్లా అధ్యక్షులు గోవింద్, వి బి జి రాంజీ చట్టం అనేది పేద కూలీల నుండి ఉపాధిని పూర్తిగా దూరం చేసే ఒక చట్టమని పేర్కొన్నారు. గతంలోనే, పనులు కల్పించే గ్రామ పంచాయతీల అధికారాన్ని రద్దు చేశారని, అంతేకాకుండా, ఈ పనుల్లోకి కాంట్రాక్టర్లను అనుమతించేలా ఒక ప్రణాళిక రూపొందించారని, ఇది ఒక పెద్ద కుట్ర అని ఆయన ఆరోపించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు , ఇ.హనుమంతప్ప మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కేవలం కేంద్ర ప్రభుత్వంపైనే బాధ్యతను వదిలివేయకుండా, రాష్ట్ర ప్రజలకు ఉపాధి కల్పించే విషయంలో తాము కూడా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా, నరేగా యోజనను పరిరక్షించే లక్ష్యంతో ఒక తాలూకా కమిటీని ఏర్పాటు చేశారు. కల్లుకంబ పంపపతిని అధ్యక్షుడిగా, ముష్టగట్ట పంపనగౌడ మరియు కల్లుకంబ మారెప్పలను ఉపాధ్యక్షులుగా, కెరెకెరె బసవరాజును కార్యదర్శిగా, ఐదుగురు సంయుక్త కార్యదర్శులతో కూడిన 23 మంది సభ్యుల బలమైన కమిటీని ఏర్పాటు చేశారు. సంఘం జిల్లా కార్యదర్శి గురల్లి రాజా ఈ నిరసన కార్యక్రమానికి అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఏఐడివైఓ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొలూరు పంపపతి కూడా ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. తాలూకా కార్యదర్శి కెరెకెరె బసవరాజు, జిల్లా కమిటీ సభ్యులు మారెప్ప, రైతులు కళింగప్ప, హనుమంతప్ప, పంపనగౌడ, శివప్ప, రుద్రమ్మ, రత్నమ్మ, వీరేష్, అంబరీష్, దొడ్డబసవ, వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గోరంట్ల ఖాకీ ల కన్ను కప్పి... గంజాయి భలే ఎంజాయ్..!!

గోరంట్ల మే 20 సీమ వార్త.

ఎవరు ఏమైపోతే నాకెందుకు నాకు డబ్బు కావాలి.... పోలీసులు ఎలాంటి కట్టుదిటం చేసిన మా రూటే సపరేటు.... యువత వీక్నెస్సే మాకు ఆయుధం ఎలాగైనా కొత్త మార్గాలను ఎన్నుకొని ఆ మార్గాల ద్వారా ఆ యువతకు గంజాయి విక్రయించి సొమ్ము చేసుకోవడమే మా లక్ష్యం... ఇలా సాగుతోంది గంజాయి బ్యాచ్ వ్యాపారం. గంజాయి స్మగ్లర్ల పై పోలీసులు తరచూ దాడులు చేస్తున్న కొత్తవిధానాన్ని ఎన్నుకొని యువతకు గంజాయిని స్మగ్లర్లు చేరవేస్తూనే ఉన్నారనే విమర్శలు రోజు రోజుకు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇలాంటి కోవలోనే గోరంట్ల యువత గంజాయికి బానిసై ఏకంగా నడివీధిలో పదుల సంఖ్యలో విద్యార్థులు రెండు వర్గాలుగా విడిపోయి కొట్టుకునే పరిస్థితికి దారితీస్తోంది అంటే దాని ప్రభావం ఎంతలా ఉందో అర్థమవుతుంది. ఇలాంటి సందర్భంలోనే గోరంట్ల మండల సరిహద్దులో సోమవారం రాత్రి కదిరికి చెందిన వ్యక్తి ఒక స్కూటీలో గంజాయిని తరలిస్తుండగా రైతులు పట్టుకుని పోలీసులకు అప్పగించిన సంఘటన వెలుగు చూసింది. అయితే విస్తుపోయే సంఘటనలు గోరంట్లలో చోటు చేసుకుంటు న్నాయని అందులో భాగంగానే గోరంట్ల పటం లోని పలు పాన్ షాపుల దుకాణంలో 420 మరియు 840 పేర్లతో అమ్మే పాన్ బిడాలో గంజాయి పౌడరు కలిపి యువతకు విక్రయిస్తున్నారనే చర్చ తీవ్రంగా సాగుతోంది. ఆ పాన్ బిడా ఒక ఫుల్ బాటిల్ తో సమానమైన మత్తును ఇస్తుందని ఆ బిడ్డ తిన్న యువత వాహనాల డ్రైవింగ్లో రేష్ డ్రైవింగ్ చేస్తున్నారని తరచూ గొడవలకు దిగుతున్నారని ఆ మత్తులో ఆ యువత ఏం చేస్తున్నారో తెలియని స్థితికి చేరుకుంటున్నారని చర్చ సాగుతోంది. ప్రధానంగా గంజాయి రవాణా చేస్తూ పోలీసులకు పట్టుబడిన కదిరికి చెందిన వ్యక్తి స్థానికంగా మల్లాపల్లి పంచాయతీలోని ఓ గ్రామానికి చెందిన ఒక ముఖ్య వ్యక్తి ద్వారా విక్రయాలు మండలంలో జరుగుతున్నాయని అతనితోపాటు గోరంట్ల పటంలో మరో ముగ్గురు ఏజెంట్లుగా ఉన్నారని వారి ద్వారా మండలంలోని ఓ కళాశాలకు చెందిన విద్యార్థులకు చిన్న ప్యాకెట్లుగా చేసిన గంజాయిని విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని ఆ వ్యక్తులే స్థానిక పాన్ బీడా షాపులకు సైతం విక్రయించి వారు సొమ్ము చేసుకుంటూ యువత జీవితాలతో చెలగాట మాడుతున్నారని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే సోమవారం రాత్రి ఒక స్కూటీలో గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన వ్యక్తి ఇదివరకే అనేకసార్లు గంజాయి రవాణాలు ముద్దాయిగా ఉన్నాడని తెలుస్తోంది. ఏది ఏమైనా పోలీసులు యువత జీవితాలకు శాపమైన గంజాయి విక్రయాలను అరికట్టాలని, ప్రకటనలు మాని ఫలితాల వైపు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## తొలిసారి ఆ పల్లెకు చేరిన...ప్రగతి రథ చక్రాలు..!!

కనగానపల్లి మే 20 సీమ వార్త.





గ్రామం పుట్టినప్పటి నుంచి అసలు ఆర్టీసీ బస్సే చూడని గ్రామానికి ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో ఆర్టీసీ బస్సు వచ్చింది. మరో గ్రామానికి రద్దైన ఆర్టీసీ సర్వీస్ పునరుద్ధరించారు. రాప్తాడు నియోజకవర్గం కనగానపల్లి మండలం పాతపాళ్యం గ్రామానికి ఇంతవరకు ఏపీఎస్ఆర్టీసీ బస్సు సౌకర్యమే లేని పరిస్థితి ఉంది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లగా.. ఆమె ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్, ఆర్.ఎం దృష్టికి తీసుకెళ్లగా.. కొత్తగా సర్వీస్ ఏర్పాటు చేశారు. పాతపాళ్యం గ్రామానికి అనంతపురం నుంచి ప్రతి రోజు ఉదయం సాయంత్రం బస్సు సౌకర్యాన్ని కల్పించారు. ఇవాళ గ్రామానికి వెళ్లిన బస్సుకు... గ్రామస్తులు అలంకరించి, ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలుపుతూ బస్సులో ప్రయాణించారు. మరోవైపు గతంలో బస్సు సర్వీసు ఉండి ప్రస్తుతం రద్దు చేయబడిన మాదాపురం గ్రామస్థులు విషయాన్ని ఎమ్మెల్యే సునీతకు విన్నవించారు. ఆమె ప్రత్యేక చొరవ తీసుకుని.. అనంతపురం నుంచి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించారు. బుధవారం గ్రామానికి వచ్చిన బస్సుకు గ్రామస్థులు ప్రత్యేకంగా అలంకరించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఎమ్మెల్యే సునీతతో పాటు ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ పూల నాగరాజు, ఆర్.ఎం తో కలిసి గ్రామానికి వెళ్లి బస్సు సర్వీస్ ని ప్రారంభించారు. అలాగే ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ.. ప్రయాణికులతో మాట్లాడారు. గ్రామస్థులు ఎమ్మెల్యే సునీతకు, నాగరాజుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రజలకు కష్టం ఉందంటే ప్రభుత్వం వెంటనే స్పందిస్తోందన్నారు. ఆర్టీసీ బస్సు లేక ఇబ్బంది పడుతున్న విషయం తమకు తెలియగానే.. వెంటనే సర్వీసులు ఏర్పాటు చేశారని.. ఇందుకు పూల నాగరాజుకు, ఆర్.ఎం కు గ్రామస్థుల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు, దివ్యాంగులకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించారన్నారు. దీనిపై మహిళల్లో ఆనందం వ్యక్తమవుతోందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడమే కాకుండా ప్రజల సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తోందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దు

**కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**జగిత్యాల:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉన్న శక్తి రైస్ మిల్, అంతర్గాం, మోరపల్లి గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను, మేడిపల్లి మండలంలోని సురభి సూర్య రైస్ మిల్, మాచాపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలన కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం తూకం, నిల్వ, రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు.మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని ప్యాడి ప్రొటెక్ట్ చేయాలని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు, నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.రైస్ మిల్లులలో ధాన్యం నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియ, లోడింగ్ అన్‌లోడింగ్ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులను, మిల్లర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లుల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు.అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధు సూదన్, జివాకర్ రెడ్డి, డి ఎస్ ఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నేను ఎలాంటి వాడ్నో... అందరికి తెలుసు



**హైదరాబాద్ :** నేను ఎలాంటి వాడినో మా కార్యకర్తలకు తెలుసని, పోక్సో కేసులో తన కుమారుడిని స్వయంగా పోలీసులకు అప్పగించానని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. కన్న కొడుకును పోలీసులకు స్వయంగా అప్పగించిన సందర్భం ఏదైనా ఉందా అని ప్రశ్నించారు. విచారణకు పూర్తిస్థాయిలో సహకరించాలనే తాను కుమారుడిని అప్పగించినట్లు చెప్పారు.హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీజేపీలో ప్రతి ఒక్కరూ సుశిక్షితులైన కార్యకర్తలే అన్నారు. కమిట్‌మెంట్‌తో పనిచేసే పార్టీ కార్యకర్తను 'మీ చివరి కోరిక ఏమిటి' అని అడిగితే చనిపోయిన తర్వాత బీజేపీ జెండా కప్పాలని కోరుకుంటామని అన్నారు.తనను పార్టీ నుంచి బర్తరఫ్ చేయాలని ఇతర పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారని ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ స్పందిస్తూ, కేసీఆర్ పార్టీకి లోక్ సభలో ఒక్క ఎంపీ కూడా లేరని అన్నారు. వారు ఫామ్ హౌస్‌లో కూర్చుని ఏదైనా చెబుతారని అన్నారు. ఆయన అవినీతి సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో కూల్చింది, ఆ కుటుంబ పాలనను అంతం చేసింది తామేనని అన్నారు. అందుకే తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

**రెండు కుటుంబాలు కలిసి మాట్లాడుకోవాలి**

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పోక్సో కేసులో అరెస్టు కావడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి ఈ కేసుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వివాదంతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు.ఈ కేసు పూర్తిగా రెండు కుటుంబాల మధ్య జరిగిన గొడవ అని ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాకేశ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తమకు వచ్చిన కొన్ని వీడియోల ప్రకారం ఆ రెండు కుటుంబాల మధ్య ఎంత సాన్నిహిత్యం ఉందో అర్థమవుతుందని చెప్పారు.బాధిత అమ్మాయి తల్లి భగీరథ్‌కు ఎంతో ప్రేమగా గోరు ముద్దలు తినిపించిన దృశ్యాలు ఆ వీడియోల్లో ఉన్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. అలాగే బాధిత అమ్మాయే స్వయంగా భగీరథ్‌ను కారులో తీసుకెళ్లినట్లు తెలిపారు. వారిద్దరూ చిన్నప్పటి నుంచి బావమరదళ్లలా కలిసి తిరిగారని, కలిసి పెరిగారని పేర్కొన్నారు.ఆ రెండు కుటుంబాలు కలిసి శ్రీశైలం, అరుణాచలం వంటి ప్రముఖ తీర్థయాత్రలకూ వెళ్లారని రాకేశ్ రెడ్డి వివరించారు. అంత బాగా ఉన్న సంబంధాలు ఎక్కడో తేడా కొట్టాయని, అందుకే ఈ పరిస్థితి వచ్చిందని అన్నారు. రాజకీయ నాయకుల కుటుంబాలకు బండి భగీరథ్ అంశం ఒక గుణపాఠం లాంటిదని అభిప్రాయపడ్డారు.చివరకు ఈ కేసును ఆ రెండు కుటుంబాలు కలిసి కూర్చొని పరిష్కరించుకుంటాయని తాను భావిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

## బాల పురస్కార్‌కు దరఖాస్తులు ఆహ్వానం -- జూలై 31 వరకు గడువు

- రాష్ట్రీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన పిల్లలకు అవకాశం

పుట్టపర్తి, మే20 (సీమవార్త బ్యూరో) :-



ప్రతిభావంతులైన పిల్లలను సత్కరించేందుకు ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సత్యసాయి జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సాధికారత అధికారిణి, ఐసీడీఎస్ పీడీ ప్రమీల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక సేవ, సాంకేతిక విజ్ఞానం, విద్య, ధైర్య సాహసాలు, క్రీడలు, వ్యవసాయం, కళలు, సంగీతం, పెయింటింగ్, నూతన ఆవిష్కరణలు, నాయకత్వ లక్షణాలు తదితర విభాగాల్లో రాష్ట్రీయ, అంతర్జాతీయ స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచిన బాలబాలికలకు ఈ అవార్డులు ప్రదానం చేస్తారని వివరించారు. అర్హులైన పిల్లలు జూలై 31వ తేదీలోగా ప్ట్రజూం://ఘ్ఝుతీసం.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నియమించే కమిటీ దరఖాస్తులను పరిశీలించి ఎంపిక చేసిన వారికి వచ్చే ఏడాది జనవరిలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందజేస్తారని పీడీ ప్రమీల పేర్కొన్నారు.

## ఆన్‌లైన్ లో ఔషధాల అమ్మకాలు రద్దు చేయాలంటూ బళ్లారిలో మెడికల్ షాపులు బంద్

బళ్లారి, మే 20 సీమవార్త:




ఆన్‌లైన్ ఔషధాల అమ్మకాలకు నిరసనగా ఆల్ ఇండియా డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ పిలుపునిచ్చిన దేశవ్యాప్త మెడికల్ షాపుల బంద్‌కు బళ్లారిలో మంచి స్పందన లభించింది..నగరంలోని అనేక మెడికల్ షాపులు స్వచ్ఛందంగా మూసివేయడంతో, ప్రజలు మందులు కొనుగోలు చేసేందుకు వచ్చి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆసుపత్రుల పరిసరాల్లోని కొన్ని మెడికల్ షాపులు మాత్రమే అత్యవసర సేవల కోసం తెరిచి ఉన్నాయి. ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలు పెరగడం వల్ల చిన్న, మధ్య తరహా మందుల వ్యాపారులు తీవ్రంగా దెబ్బతింటున్నారని వ్యాపారులు ఆరోపించారు. మందుల అమ్మకాలపై కఠినమైన నిబంధనలు అమలు చేయాలని, ఆన్‌లైన్ అమ్మకాలను నియంత్రించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. లైసెన్స్ లేకుండా మందుల అమ్మకాలను నిలిపివేయాలని, మందుల పంపిణీలో పారదర్శకత పాటించాలని, వ్యాపారుల వివిధ డిమాండ్లను ప్రభుత్వం వీలైనంత త్వరగా నెరవేర్చాలని కూడా వారు డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ ప్రచార కమిటీ కొప్పళ జిల్లా ఇన్‌చార్జ్‌గా వెంకటేష్ హెగ్డే నియామకం

బళ్లారి, మే 20 సీమవార్త:



కేపిసిసి మీడియా ప్రతినిధి వెంకటేష్ హెగ్డే, కాంగ్రెస్ ప్రచార కమిటీ కొప్పళ జిల్లా ఇన్‌చార్జ్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ప్రచార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ మంత్రి వినయ్ కుమార్ సొరకె మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం కలిగిన వెంకటేష్ హెగ్డేకు, గతంలో రాయచూరు జిల్లా ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. ఇప్పుడు కొప్పళ జిల్లా బాధ్యతలను కూడా పార్టీ ఆయనకు అప్పగించడం విశేషం. తన నియామకంపై స్పందిస్తూ, పార్టీని క్షేత్రస్థాయి నుండి మరింతగా సంఘటితం చేయడానికి మరియు బలోపేతం చేయడానికి కృషి చేస్తానని వెంకటేష్ హెగ్డే తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను, సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడానికి తాను ప్రాధాన్యత ఇస్తానని ఆయన పేర్కొన్నారు.

## గోరంట్ల గడ్డలో....సీమ వార్త ప్రింటింగ్ ప్రారంభం గర్వ కారణం.

-మొదటిపేజీ తరువాయి

ప్రారంభించి అనతి కాలంలోనే గోరంట్ల మండలం గర్వించేలా ఒక దినపత్రిక మరియు ఒక టీవీ ఛానల్ ను స్థాపించి ఏకంగా గోరంట్ల పట్టణంలో ప్రింటింగ్ ఎడిషన్ ప్రారంభించడం గర్వకారణమని సీమ వార్త దినపత్రికకు మరియు ఈ వార్త న్యూస్ ఛానల్ కు ఎప్పుడు శ్రేయోభిలాషులుగా ఉంటామని ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ యువ నాయకులు భక్తర్, ఓబుల్ కుమార్,అశోక్ కుమార్ నాయక్, సురేష్ నాయక్,అనిల్ కుమార్ రెడ్డి,రహమతుల్లా,అరుణ్ కుమార్,బాలాజీ,నరసింహులు, మరియు వైసీపీ సీనియర్ నాయకులు (చిచ్చా) కాల బాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యూత్ లీడర్షిప్ సదస్సు

**నిర్మల్ :** "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్ గాంధీ సాంకేతిక శిక్షణ కేంద్రం (ఐటిఐ) లో బుధవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. "యూత్ లీడర్ షిప్ సమ్మిట్" అనే అంశంపై నిర్వహించిన ఈ సదస్సులో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పలువురు అధికారులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం యువతలో నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, దేశ రాజకీయాల్లో యువత పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు. యువజన, క్రీడల శాఖ ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమ్మిట్ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, ఐటీఐ కన్వీనర్ కోటిరెడ్డి, ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.